# CHEMISTRY - NAKKA LINGAYYA (2022 - 2023)

సాక్షి

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**వైద్య నిపుణుల బృందంతో కళాశాల విద్యార్థులు**

**చార్మినార్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సిటీ కళాశాల, రసాయన శాస్త్ర విభాగం, జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ నక్క లింగయ్య, అఖిల భారత రాష్ట్రీయ శిక్షా జాతీయ సంయుక్త కార్యదర్శి గుంతా లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాల భాస్కర్, డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, వైస్ ప్రిన్సిపాల్, రసాయన శాఖ అధిపతి డాక్టర్ ఏలూరి యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ దయానంద్, అమృత వసంత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**అందరినీ ఆకర్షించిన ఎగ్జిబిషన్..**

సైన్స్ డే సందర్భంగా భౌతికశాస్త్ర విభాగం నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ఉత్సాహంతో బయో ప్లాస్టిక్, ఓజోన్ సంరక్షణ, పర్యావరణ సంరక్షణకు అవసరమైన మోడల్స్ ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ బాలభాస్కర్, నైనా వినోదిని, డాక్టర్ పర్వతాలు, డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ చిన్ని కృష్ణ తదితరులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**జియాగూడలో..**

**జియాగూడ:** ఫిజిక్స్‌లో రామన్ ఎఫెక్ట్ కనుగొని ప్రపంచాన్ని ఆశ్చర్య చకితుల్ని చేసిన సీవీ.రామన్ నోబెల్ బహుమతి, భారతరత్న పొందాడని జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్ అన్నారు. జాతీయ సైన్స్ డేను పురస్కరించుకుని పలు స్కూళ్లల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. రహింపురా కేటీఎస్, ఇంద్రాణి మహావిద్యాలయ, సరస్వతి విద్యానికేతన్, జియాగూడ కృష్ణవేణి ట్యాలెంట్ స్కూళ్లల్లో సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఘనంగా జరిగాయి. పీస్ కమిటీ సభ్యులు నర్సింగ్‌రావు, ట్రస్మా ఆసిఫ్‌నగర్ మండల అధ్యక్షులు గాలయ్య,




**ఐఎంవీ స్కూల్ సైన్స్ ఫెయిర్‌లో కార్పొరేటర్ దర్శన్, డైరెక్టర్ మిథిలేష్, గాలయ్య**



**ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి**

ఠాకూర్ రఘునందన్‌సింగ్, సునేత్ర కౌలే, అక్షదీప్ జూనియర్ కళాశాల డైరెక్టర్ మహ్మద్ అక్రమ్ అలీ, మిథిలేష్ కుమార్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

**వెంకట్‌రావు మెమోరియల్ స్కూల్‌లో..**

**గౌలిపురా:** నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని మంగళవారం వెంకట్‌రావు మెమోరియల్ స్కూల్‌లో ఏడీపీ సపోర్ట్‌తో ప్రథమ్ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో 45 నమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి హాజరై ప్రదర్శనను తిలకించారు. ఏడీపీ సీఎస్ఆర్ సందీప్, ప్రథమ్ కో ఆర్డినేటర్ ప్రతిమ, సైన్స్ ఎంటీ మోహన్, సీఐఎంలు దేవిక, మౌనిక, సుష్మా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక పాల్గొన్నారు.

**ఆసిఫ్‌నగర్‌లో..**

**విజయనగర్‌కాలనీ:** విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు అబ్బుర పరుస్తున్నాయని ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ అన్నారు. ఆసిఫ్‌నగర్ సెయింటాన్స్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ప్రిన్సిపాల్ పుష్పామేరితో కలిసి ప్రారంభించారు.



**మెహిదీపట్నంలోని శ్రీ చైతన్య పాఠశాలలో..**



**కార్యక్రమంలో ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ నక్క లింగయ్య, గుంతా లక్ష్మణ్**

**నిజాం కళాశాలలో...**

**గన్‌ఫౌండ్రీ:** బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సైన్స్ అందరి కోసం అనే అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమత తుళ్ల మాట్లాడుతూ.. మానవ పేగు ఆరోగ్యం, డయాబెటిక్స్‌లో సూక్ష్మజీవుల పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. కేర్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వినోద్‌బాబు మాట్లాడుతూ.. మన దైనందిన జీవితంలో శాస్త్రీయ అనువర్తనాల ప్రాముఖ్యతత, సంవత్సరాలుగా సాధించిన పురోగతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా నాయక్, డాక్టర్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

**సాక్షి, సిటీబ్యూరో:** మెహిదీపట్నంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా మంగళవారం సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. గోల్కొండ జోన్ డిప్యూటీ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు హాజరై 'సైన్స్ ఫెయిర్'ను ప్రారంభించారు. శ్రీచైతన్య స్కూల్ మెహిదీపట్నం జోన్ ఏజీఎం బి.కృష్ణ, ప్రిన్సిపల్ స్వాతి, ఎగ్జిక్యూటివ్ డీన్ పుల్లారావు పాల్గొన్నారు.

Date: 01/03/2023, Edition: Hyderabad(Charminar), Page: 9
Source : https://epaper.sakshi.com/